నేటి నుంచి జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16 : సీఎం కప్-2024లో భాగంగా జిల్లా స్థాయిలో మంగళవారం నుంచి 19 వరకు 36 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడల్లో 17న అథ్లెటిక్స్, ఆర్చరీ, హ్యాండ్‌బాల్, జిమ్నాస్టిక్స్, ఉషు, బిలియర్డ్ అండ్ స్నూకర్స్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో పోటీలు, 18న రెజ్లింగ్, బాక్సింగ్, లాన్‌టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, షూటింగ్, హాకీ, కరాటే, రోయింగ్, స్క్వాష్, కనోయింగ్ అండ్ కయాకింగ్, అత్యపత్య, పవర్ లిఫ్టింగ్, సాఫ్ట్‌బాల్, టేబుల్ టెన్నిస్, సెపక్‌తక్రా, తైక్వాండో పోటీలు, 19న కబడ్డీ, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, యోగా, చెస్, నెట్‌బాల్, కిక్‌బాక్సింగ్, సైక్లింగ్, జూడో వంటి క్రీడా పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లాస్థాయిలో పాల్గొనే బాలబాలికలు ఉదయం 8 గంటలకు హనుమకొండ జేఎన్ఎస్‌లో హాజరుకావాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి

ఐనవోలు, డిసెంబర్ 16 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలని ఐనవోలు పంచాయతీ సెక్రటరీ కిశోర్ కోరారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో 1,604 ప్రజాపాలన దరఖాస్తులు ఉండగా నలుగురు ఎన్యుమనేటర్లు లాగిన్ ఇచ్చిన్నట్లుగా పేర్కొన్నారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 500 దరఖాస్తు పత్రాలు కేటాయించినట్లు తెలిపారు. సర్వే డిసెంబర్ 31లో పూర్తి చేయాల్సి ఉన్నందున ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు సర్వేకు కావాల్సిన పత్రాలు, ఇళ్లు, ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమేంట్, ఇంటి పన్ను రసీదు వంటివి అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.

రైల్వే పెన్షనర్స్‌డేను విజయవంతం చేయాలి

కాజీపేట, డిసెంబర్ 16 : కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ ఫెడరేషన్(ఏఐఆర్ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం జరిగే దక్షిణ మధ్య రైల్వే పెన్షనర్స్ డేను విజయవంతం చేయాలని రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుందుల సంగమయ్య కోరారు. ఈ సందర్భంగా రైల్వేలో పెన్షనర్స్ దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఏఐఆర్ఆర్ఎఫ్ జోనల్, డివిజన్ సెక్రటరీలు డాక్టర్ పీ యుగేంధర్, జీఎస్ బాబురావు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. కాజీపేట పరిధిలోని పెన్షన్‌దారులుందరూ హాజరుకావాలని కోరారు. సమావేశం అనంతరం సీనియర్ పెన్షన్‌దారులకు సన్మానం, భోజన సదుపాయం ఉంటుందని వివరించారు.

సీపీని కలిసిన నల్లబెల్లి ఎస్సై

సుబేదారి, డిసెంబర్16: నల్లబెల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వీ గోవర్ధన్ సోమవారం పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝాను మర్యాదపూర్వంగా కలిశారు. హనుమకొండలోని సీపీ కార్యాలయంలో సీపీని కలిసి పూలమొక్క అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

*I, **ADDIKILA MANASA** D/o **ADDIKILA SRINIVAS** (New Name) previously called as **VANGA MANASA W/o VANGA CHAITANYA KUMAR** (Old Name) and Residing at H.No.1-1-47/4, Chaitanyapuri Colony, Opp. NIT, Hanumakonda Dist-506004, TG.

NTW-000

CHANGE OF NAME

*I, **VANGA NAGAMANI W/o VANGA LAXMAIAH** (New Name) Previously called as **SWARGAM NAGAMANI D/o JAGANNATHAM** (Old Name) H.No. 1-1-47/4, Chaitanyapuri Colony, Opp. NIT, Hanumakonda Dist-506004, T.G.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

భద్రకాళీ బండ్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

గ్రేటర కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, డిసెంబర్ 16 : నిర్దేశిత గడువులోగా భద్రకాళీ బండ్ పనులను పూర్తి చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె భద్రకాళీ, వడ్డేపల్లి బండ్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ పనులను ఈ నెల చివరిలోగా పూర్తి చేయాలన్నారు. వడ్డేపల్లి బండ్‌పై సుందరీకరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

గ్రీవెన్స్ వినతులను సత్వరమే పరిష్కరించాలి

బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 2వ డివిజన్ వంగపహాడ్‌లోని శ్మశానవాటికలో కనీస వసతులు లేవని, గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదని పొన్నాల రఘు ఫిర్యాదు చేశారు. గరీబ్‌నగర్‌లో రోడ్డు నిర్మాణ సమయంలో మిషన్ భగీరథ పైపులైన్ ధ్వంసమైందని, మరమ్మతులు చేయకపోవడంతో తాగునీరు రావడం లేదని కాలనీవాసులు విన్నవించారు. 53వ డివిజన్ సమ్మయ్య నగర్‌లో రోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మించడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వినతిపత్రం అందజేశారు. నర్సంపేట రోడ్డులోని దళిత శ్మశానవాటికలో హైమాస్ట్ లైట్లు వెలగడం లేదని స్థానికుడు జన్న స్కైలాబ్ ఫిర్యాదు చేశాడు. 54వ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలో లేఅవుట్ పార్క్‌కు హద్దులు మార్కింగ్ చేసి ఫెన్సింగ్ చేయాలని కాలనీ అభివృద్ధి కమిటీ వినతి పత్రం అందజేసింది. డ్రైనేజీలో నల్లా పైపులైన్ ఉందని దానిని మార్చాలని కోరారు. గ్రీవెన్స్‌లో 63 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 31, ఇంజినీరింగ్‌కు 17, ప్రజారోగ్యానికి 6, పన్నుల విభాగానికి 4, తాగు నీటి సరఫరాకు 4, ఎలక్ట్రికల్‌కు ఒకటి వినతులు వచ్చాయి. అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, హెచ్‌వో రమేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్రరాడేకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈలు శ్రీనివాస్, సంతోష్‌బాబు, డీఈ రవికిరణ్, స్మార్ట్‌సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భద్రకాళీ బండ్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

బీఆర్ఎస్ నాయకుడి ముందస్తు అరెస్టు

ఐనవోలు, డిసెంబర్ 16: బీఆర్ఎస్ నాయకుడిని ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. రెండో విడుత దళిత బంధుకు సంబంధించిన నిధులను విడుదల చేయాలని కోరుతూ దళిత బంధు సాధన కమిటీ అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దుప్పెల్లి కొంరయ్యను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోలీసుల అదుపులో కొంరయ్య

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

హసన్‌పర్తి, డిసెంబర్ 16 : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. కమలాపూర్ మండలం అంబాలకు చెందిన బోయిని అభిరామ్, శీలం ఓంసాయి, కత్తి భార్గవ్ ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై వస్తుండగా ఎర్రగట్టుగట్టు వద్ద రాగానే వేగంగా వచ్చిన కారు వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 17 మందికి జరిమానా

సుబేదారి, డిసెంబర్16 : హనుమకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 17 మందికి రూ.22,300 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జీ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి రూ.1500 జరిమానా విధించినట్లు వివరించారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

హసన్‌పర్తి, డిసెంబర్ 16 : మండలంలోని రౌడీ షీటర్లకు హసన్‌పర్తి సీఐ చేరాలు ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగి ఉండి కుటుంబం, సమాజంతో గౌరవంగా ఉండాలని వారికి సూచించారు. ఎలాంటి తగాదాలకు గాని సెటిల్‌మెంట్లకు వెళ్లవద్దని, ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు రవి, దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ చేరాలు

కాజీపేట జీఆర్పీ ఎస్సైగా తోట నాగరాజు

కాజీపేట, డిసెంబర్ 16 : కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని జీఆర్పీ స్టేషన్ ఎస్సైగా తోట నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన మోహినుద్దీన్ ఆగస్టు నెలలో వరంగల్ జీఆర్పీ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఈ పోస్ట్ ఖాళీగా ఉండిపోయింది. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఎస్సైగా పనిచేస్తున్న తోట నాగరాజును కాజీపేట జీఆర్పీకి బదిలీ చేశారు. ఈ మేరకు స్థానిక రైల్వే జీఆర్పీ సీఐ రామ్మూర్తిని ఆయన సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైకి స్థానిక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. జీఆర్పీ హెచ్‌సీలు రమణారెడ్డి, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులతో కార్యదర్శి సారంగపాణి

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16 : నాగర్‌కర్నూల్‌లో ఈ నెల 22న జరిగే తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ కోసం క్రీడాకారులను ఎంపిక చేసినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి తెలిపారు. సోమవారం హనుమకొండలోని జేఎన్ఎస్‌లో హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రాస్ కంట్రీ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 50 మంది అథ్లెట్లు పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభకనబర్చి జిల్లాకు పేరు, పథకాలు తీసుకురావాలని సారంగపాణి ఆకాంక్షించారు. కార్యక్రమంలో సాంబమూర్తి, రజినీకాంత్, కోచ్ శ్రీమన్నారాయణ, కృష్ణమూర్తి, ఎన్ సురేశ్ పాల్గొన్నారు.

అప్రెంటిస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16: ఇండర్మీడియెట్ వొకేషనల్‌లో (2022, 23-24) పారామెడికల్ కోర్సులు ఎంఎల్టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ(స్త్రీలు) పూర్తి చేసిన విద్యార్థులు అప్రెంటిస్‌కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఏ గోపాల్ తెలిపారు. హనుమకొండ విద్యార్థులు మిషన్ హాస్పిటల్, పరకాల హాస్పిటల్‌కు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఎంజీఎం, సీకేఎం హాస్పిటల్ కోసం వరంగల్ జిల్లా నోడల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల వారు హనుమకొండలోని డీఐఈవో కార్యాలయంలో ఈనెల 31 లోపు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

సఖీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఐనవోలు, డిసెంబర్ 16 : ఆపదలో ఉన్న మహిళలు, యువతులు సఖీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ హరిత సూచించారు. మండలంలోని రెడ్డిపాలెంలో సోమవారంఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. సఖీ కేంద్రం మహిళల కోసం 24 గంటలు పని చేస్తుందని, సమస్య ఉంటే 181 లేదా 0870 2452112 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా
- అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

హనుమకొండ, డిసెంబర్ 16 : మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించి గౌరవ వేతనం, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ పిలుపు మేరకు సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట 48 గంటల ధర్నా, వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో 48 గంటలు ధర్నా చేయవద్దని పోలీసులు చెప్పడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో వారిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి, సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ నడిగొండ రజిత మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు నెలలు తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పు చేసి మరీ వంట చేస్తున్నారన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో చేసిన వాటికే బిల్లులు ఇవ్వకపోగా ప్రస్తుతం రాగి జావ పోయాలని, రెండు రకాల కూరలు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు కార్మికులకు నెలకు రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా అమలు చేయలేదన్నారు. తక్షణమే హామీలు అమలు చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పీ సమ్మక్క, సరిత, జీ శాంత, పర్వీన్, కవిత, ప్రేమలత, సంధ్య, లక్ష్మి, జీ సక్కుబాయి, రాధ, శ్రీలత, కొమరమ్మ, రేణుక, మంజుల, కవిత పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

హనుమకొండ, డిసెంబర్ 16 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఎంసీపీఐ(యూ) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్రాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎంసీపీఐ(యూ), అఖిల భారత కార్మిక సంఘాల కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా సోమవారం ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి, ధర్నా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాస్ సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్‌రెడ్డి హంసారెడ్డి, ఏఐసీటీయూ జిల్లా కన్వీనర్ మొగిలి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం అవుతోందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూ కార్మికుల సంఖ్య తగ్గించడం వల్ల లక్షలాదిమంది ఉపాధి కోల్పోతున్నారన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి, పెట్టుబడిదారీ, కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచిందని మండిపడ్డారు. తక్షణమే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 44 కార్మిక చట్టాలను పునర్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, నీల రవీందర్, కర్ర రాజిరెడ్డి, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు మంద భద్రయ్య, జిల్లా నాయకులు సంపత్, మొగిలి, అనిల్, గోనెల గోపాల్, జ్యోతి, రమేశ్, నరేశ్, అశోక్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎంసీపీఐ(యూ), ఏఐసీటీయూ నాయకులు

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

హనుమకొండ, డిసెంబర్ 16 : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్కు ఎదుట సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల వద్దకు సోమవారం చేరుకొని తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి, ఇప్పుడు సమ్మె చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 18 ఏళ్లుగా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని, ఆరోగ్య కార్డులో మహిళలకు ప్రసూతి సెలవులు, జీవిత బీమా ఇవ్వాలన్నారు. సమస్యలపై సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని, లేకపోతే ఎస్ఎఫ్ఐ సమగ్ర శిక్ష ఉద్యోగులకు అండగా నిలిచి పోరాటాలు ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

దీక్షకు మద్దతుగా మాట్లాడుతున్న స్టాలిన్

నీరుకుళ్లలో నిరసన

ఆత్మకూరు : ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా నీరుకుళ్ల లోని జడ్పీఎస్ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని కోరారు. హెచ్ఎంలు లక్ష్మి, లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయులు రమేశ్, సంజీవ్, సుకన్య, శ్రీదేవి, కోటి, సీతారామ్, కుమారస్వామి, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఉప్పల్ పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో తనిఖీ

కమలాపూర్, డిసెంబర్ 16 : మండలంలోని ఉప్పల్ పీహెచ్‌సీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి ఉదయం పది గంటలకు చేరుకున్న జిల్లా వైద్యాధికారి దవాఖానలోని గదులను పరిశీలించి, రికార్డులను చూశారు. వైద్య సిబ్బంది కొందరు ఆలస్యంగా రావడంతో వారిని ప్రశ్నించారు. దవాఖాన ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంతో ఉండడంతో వారం రోజుల్లో శుభ్రం చేయించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్యంకోసం వచ్చిన మాజీ ఎంపీటీసీ బండారి సుధాకర్ ద్వారా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో డీఎంహెచ్‌వో ఫోన్‌లో మాట్లాడి దవాఖాన ఆవరణలోని చెత్తను పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించాలని కోరారు. అనంతరం భీంపల్లి, గుండేడు, ఉప్పల్ ఆయుష్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. భీంపల్లి, ఉప్పల్ గ్రామాల్లో హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్, లెప్రసీ రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్‌లో అసంపూర్తిగా ఉన్న ఆయుష్ ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఆయన వెంట వైద్యసిబ్బంది ఉన్నారు.



రోగిని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన యంత్రాంగం
- 50 శాతంలోపే అభ్యర్థుల హాజరు

హనుమకొండ, డిసెంబర్ 16 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఆది, సోమవారాల్లో జరిగిన పరీక్షలు విజయవంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. పరీక్షకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా జిల్లా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నారు. హనుమకొండ జిల్లాలో 33,006 మంది అభ్యర్థులకుగాను 82 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటి రోజు ఆదివారం జరిగిన పరీక్షకు 16,312 మంది హాజరయ్యారు. అలాగే, రెండో రోజు సోమవారం ఉదయం జరిగిన పరీక్షకు 16,025(48.55శాతం) మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 16,044 మంది అభ్యర్థులు (48.61శాతం) హాజరయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రూప్-2 పరీక్షకు హాజరైన వారు 50శాతంలోపే ఉండడం విశేషం. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. అలాగే, 144 సెక్షన్ విధించడంతో పాటు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కేడీసీలో హాల్‌టికెట్ పరిశీలించి, లోపలికి పంపుతున్న అధికారులు

వెండి తెరపై నబీల్ గొప్పగా వెలుగొందాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, డిసెంబర్ 16 : స్టార్ మా టీవీ నిర్వహించిన బిగ్‌బాస్ షో 8వ సిజన్‌లో టాప్ 3లో నిలిచిన వడ్డేపల్లి బిడ్డ నబీల్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అభినందించారు. బిగ్‌బాస్ షో ముగించుకొని హనుమకొండకు చేరిన నబీల్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. నబీల్ యూట్యూబ్ నుంచి టీవీ ఇండస్ట్రీకి వచ్చాడని, రానున్న రోజుల్లో వెండి తెరపై సైతం రాణించగలడని వినయ్ భాస్కర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

నబీల్‌ను అభినందిస్తున్న వినయ్‌భాస్కర్

నిట్‌లో డిజిటల్ ట్విన్ టెక్నాలజీపై సదస్సు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో 'డిజిటల్ ట్విన్నింగ్ ఆఫ్ అండర్ గ్రౌండ్ యుటిలిటీస్'పై ఐదు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. డాక్టర్ అనిత విల్సింతన్, డాక్టర్ శశి, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ అలుమ్ని అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసరావు, సివిల్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ కే వెంకటరెడ్డి, ప్రొఫెసర్ పీ రతీశ్‌కుమార్, డీన్ (ప్లానింగ్, డెవలప్ మెంట్) జ్యోతిప్రజ్వలన చేశారు. కార్యక్రమాన్ని విద్యా మంత్రిత్వ శాఖ(ఎంహెఈ) స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ అకడమిక్ అండ్ రిసెర్చ్ కోలాబరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నెదర్లాండ్స్ డెల్ఫ్ట్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నుంచి డాక్టర్ రంజిత్ కే సోమన్, యూనివర్సిటీ ఆఫ్ ట్వెంటే నుంచి డాక్టర్ లియోన్ ఓర్లే స్కోల్టెన్ హుయిస్, అంతర్జాతీయ ని